దుష్టసంకల్పముల చేత దుఃఖితుడగు
సత్యసంకల్పముల చేత సాధువగును
సర్వసంకల్ప రహితుడే శాంతినొందు
మరువబోకుడు ఇటువంటి మంచిమాట

Face is the index of mind. మనసునందలి సంకల్ప వికల్పములన్నీ ముఖమునందే ప్రతిబింబిస్తూ ఉంటాయి. దుఃఖముగాని ఆనందముగాని విచారముగాని క్రోధముగాని ద్వేషముగాని ఏగుణములైనా ముఖములందు ప్రతిబింబిస్తుంటాయి. కనుక మానవుడు దుస్సంకల్పములకు హృదయములో స్థానము ఇవ్వకూడదు. దుస్సంకల్పముల చేత దుఃఖితుడౌతున్నాడు. పరుల చెర్పును కోరటము, పరులకు అపకారము చేయటము, పరులకు కీడు సంకల్పము చేయటము ఇత్యాది దుష్టసంకల్పములన్నీ పరులకు కీడు చేయటమే కాకుండా దానికంటె అధికమైన కీడు కోరిన వానికే చేస్తుంది. దుష్టసంకల్పములు మానవునకు సహజ లక్షణములు కావు. ఒక బావిలో రాయి విసిరినప్పుడు అక్కడ చిన్న అలగా ప్రారంభమవుతుంది. ఈ అల పూర్తి బావినే ఆక్రమిస్తుంది. అదే విధముగా ఈ మానవ సరోవరమందు సంకల్పమనే రాయి వేసినప్పుడు సంకల్పమనే రాయి ద్వారా ఈ మానస సరోవరమందు అల ప్రారంభమై సర్వేంద్రియములందు ప్రాకిపోతుంది. కన్నులందు ప్రవేశించినప్పుడు దుష్టదృష్టిని చూస్తుంది. కర్ణములందు ప్రవేశించినప్పుడు దుష్టశ్రవణమునే వింటుంది. నోటియందు ప్రవేశించినప్పుడు దుష్టభావములే పలుకుతుంది. హస్తములందుగాని పాదములందుగాని సమస్త దేహమందు దుష్టసంకల్పములు ప్రాకి అన్నీ దుష్టకర్మలే ఆచరిస్తాయి. కరచరణాది అవయవముల చేత, దుష్టసంకల్పముల చేత దుష్టకర్మలే ఆచరిస్తుంది. కనుకనే దుష్టసంకల్పముల చేత దుష్టుడగును.

మన దుఃఖమునకు మూలకారణమేమిటి? మన సంకల్పములే. ఈ సంకల్పములే సమస్త దుఃఖములను మననుండి ఆవిర్భవింప చేస్తున్నాయి. కనుక సంకల్పములు ప్రారంభమైన తక్షణమే ఇవి సత్సంకల్పములా లేక దుష్టసంకల్పములా అని విచారణ చేసి దుష్ట

సంకల్పములను సాధ్యమైనంతవరకు దూరము చేసుకోవాలి. తదుపరి 'సత్సంకల్పముల చేత సాధువగును'. పరోపకార సంబంధమైన సంకల్పములు, పరుల యొక్క క్షేమము కోరే సంకల్పములు, పరుల యొక్క సంక్షేమము ఆశించే సంకల్పములు ఈ విధమైన సత్సంకల్పముల చేత మానవుడు సాధువుగా మారిపోతున్నాడు. సాధువనగా వేష సాధువు కాదు. సాధు గుణములతో కూడిన మానవత్వము. ఈ సాధుత్వము ప్రతి మానవుని యందు ఉంటున్నది. అట్టి సాధు గుణములను రక్షించే నిమిత్తమై మనము సత్సంకల్పములను ఆవిర్భవింప చేసుకోవాలి. శాంతి మనకు ఎక్కడనుండి లభిస్తుంది. బయట ప్రపంచము నుంచి మనకు శాంతి లభించదు. బయట పదార్థముల నుంచి శాంతి లభించదు. బయటి విషయముల నుండి శాంతి లభించదు. విద్య నుండి శాంతి లభించదు. ఉద్యోగము నుండి శాంతి లభించదు. శాంతి మన అంతర్భావము నుండి ఆవిర్భవించేదే. ఎప్పుడు మనకు శాంతి లభిస్తుంది? 'సర్వ సంకల్ప రహితుడే శాంతి వాందు' అనగా ఎట్టి సంకల్పములు లేక సర్వ సంకల్పములు భగవత్ప్రేరణగా భావించినప్పుడే మనకు శాంతి లభ్యమవుతుంది. కనుక మన సర్వ సంకల్పములు భగవత్ప్రేరణగా భావించాలి. సమస్త సంకల్పములు హృదయము నుండే ఆవిర్భవిస్తాయి. హృదయము భగవత్స్థానము. సమస్త సంకల్పములు హృదయము నుండి ఆవిర్భవించుచున్నాయని సత్సంకల్పమును మనము విశ్వసించినప్పుడే మనకు శాంతి లభిస్తుంది. మంచి చెడ్డలు పరులపైన మనము ఆవిర్భవింప చేయకూడదు. ఎవరు మంచి చెడ్డలకు కారకులు కారు. సమస్త మంచి చెడ్డలకు నీ యొక్క సంకల్పములే మూలకారణము. కనుక మనము సత్సంకల్పములను అభివృద్ధి పరచుకొని తద్వారా సర్వసంకల్పములను శూన్యము గావించుకోవాలి. యద్భావం తద్భవతి. కనుక మన యొక్క ప్రతిబి reflection of the inner being.

ఒకానొక సమయములో కృష్ణుడు ధర్మరాజును పిలిచి 'ధర్మజా! ఈ రాజ్యములో ఎవరైనా దుష్టుడు, దుర్మార్గుడు ఉన్నాడేమో విచారించుకు రమ్మన్నాడు. తదుపరి కొంతసేపైన తరువాత దుర్యోధనుని పిలిచి 'దుర్యోధనా! మన రాజ్యములోపల సదాచార సంపన్నుడు సద్గుణవంతుడు ఉన్నాడేమో విచారించుకు రమ్మన్నాడు. ధర్మజుడు ఒకవైపున, దుర్యోధనుడు మరొకవైపున సాధించే నిమిత్తమై సంచారము సలుపుతూ వస్తున్నారు. కొంతకాలమైన తరువాత ధర్మజుడు వచ్చి కృష్ణా! మన రాజ్యములో దుర్మార్గుడు ఎక్కడా కనిపించుటం లేదు. అందరు పవిత్రులే. సద్గుణవంతులే. సదాచార సంపన్నులే. దుష్టులెవరు నాకంటికి కనిపించలేదన్నాడు.

06079603

మరికొంతసేపటికి దుర్యోధనుడు వచ్చాడు. కృష్ణా మన రాజ్యములో ఎక్కడ చూచినా దుష్టులు దుర్మార్గులు కనిపిస్తున్నారు. దురాచార సంపన్నులే కనిపిస్తున్నారు. సత్ప్రవర్తనులు, సదాచార సంపన్నులు నాకంటికి కనిపించుటం లేదు' అన్నాడు. అప్పుడు కృష్ణుడు చెప్పాడు 'యద్భావం తద్భవతి'. దుర్యోధనుని దృష్టంతయూ దుస్సంకల్పముల చేత, దురాలోచనల చేత దుర్భావములచేత నిండి ఉంటున్నది. కనుక అతనికి అందరు దుష్టసంకల్పముతో నున్నవారుగా కన్పించారు. ఎలాంటి రంగు అద్దములు వేసుకుంటారో అలాంటి రంగులోనే కనిపిస్తారు. కనుక దుష్టుల దృష్టి చాలా దుష్టము. దుర్యోధనుడు పరమ దుష్టుడు, దుర్మార్గుడు, దురాచార సంపన్నుడు. ధర్మరాజు. ఇతను సాధు గుణములు కలవాడు. సత్సంకల్పుడు. సదాచార సంపన్నుడు. ధర్మమే అతను స్వరూపముగా ధరించినవాడు. కనుక అతనికి అందరు సద్గుణవంతులే కనిపించారు. ఏతావాత దుర్యోధనుని దుస్సంకల్పమునను, ధర్మరాజు సత్సంకల్పమునను ఈ దృశ్యమునకే మూల కారణము. ప్రతి మానవుడు వాని భావముల పురస్కరించుకొనియే దుష్టుడు సజ్జనుడు అని విశ్వసిస్తూ ఉంటారు. దుష్టులుగానీ, సజ్జనులు గాని బయట ప్రపంచములో కనిపించేవారు కాదు. ప్రతిదీ తన యొక్క reaction, reflection, resound.

మన మనస్సంతా సంకల్పముల మూట. మన ప్రవర్తనలు మనస్సు యొక్క ఆట. మన సుఖదుఃఖములకు మన నడతలే మూలకారణము. కనుక సంకల్పములు మంచివైన మనసు మంచిదౌతుంది. మనసు మంచిదైన మన నడతలు మంచివిగా ఉంటాయి. ఈనాడు మన నడతలు బట్టి అనేక దుర్మార్గములు కనిపిస్తున్నాయి. దీనిని పురస్కరించుకొనియే ప్రాచీన మహర్షులు 'మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' మనసే మూలకారణము కనుక మొట్టమొదట మన సంకల్పములను సత్సంకల్పములుగా అభివృద్ధి పరచుకోవాలి. ఆహార విహార విచారముల చేత మన సంకల్పములు వికృతముగా మారుతుంటాయి. మన సుకృతమునకు మన వికృతమునకు మనసే కారణము. మొట్టమొదట సంకల్పములు ఆవిర్భవించిన వెంటనే is it good or bad అని టైము తీసుకొని విచారణ చేయాలి. తొందరపాటు ఎప్పుడూ మంచిది కాదు. మనమూ శాంతము వహిస్తే సర్వవిధములైన సుఖములు అనుభవించగలము. సుఖము వికృత దృష్టిలో కనిపించేది కాదు. మన అదృష్టము మన ప్రాప్తిని పురస్కరించుకొని లభించేది కాదు. కనుక సంకల్ప బీజములు నాటి కర్మఫలములు పొందుతున్నాము.

కర్మ అనే బీజము నాటి అభ్యాసము అనే ఫలము పొందుతున్నాము. అభ్యాసము అనే బీజములు నాటి శీలము అనే ఫలము పొందుతున్నాము. ఈ శీలము అనే బీజము నాటి అదృష్టము అనే ఫలము పొందుతున్నాము. అదృష్టము మన గుణముపై ఆధారపడి ఉన్నది. గుణము మన ఆలోచనలపై ఆధారపడి ఉంటున్నది. ఆలోచనలు మన కర్మలపై ఆధారపడి ఉంటున్నాయి. కర్మలు సంకల్పములపై ఆధారపడి ఉంటున్నాయి. సమస్త సుఖ దుఃఖములకు మన సంకల్పములే కారణము. కనుక మొట్టమొదట మన సంకల్పములను అదుపులో పెట్టుకొనుటకు ప్రయత్నించాలి. ప్రాకృత జీవితములో మంచి చెడ్డలన్నీ పరులపై నెడుతున్నాము. పరుల వల్ల నాకీ దుఃఖము సంభవించినదని పరుల వల్ల ఈ సౌఖ్యము లభించినదని భావిస్తాము. పొరపాటు. నా అదృష్ట దురదృష్టములకు పరులు కారకులు కాదు నా సంకల్పములే కారణము. నీవు పరీక్షలో ప్యాసైతే నీ ప్రయత్నము యొక్క ఫలితమే. ఫెయిలయితే నీ ప్రయత్నలోపమే. నీవు చక్కగా హృదయపూర్వకముగా చదివితే తప్పక ప్యాసై ఉండువు. అన్ని కార్యములందు అంతే. విజయము సాధించాలనుకున్నప్పుడు సత్సంకల్పములను అభివృద్ధిపరచుకోవాలి. ఈ సంకల్పము స్వార్థ స్వప్రయోజనములై ఉండకూడదు.

స్వభావము. స్వ- అనగా ఆత్మ. ఆత్మ భావమే స్వభావము. స్వధర్మము, పరధర్మము గాని స్వభావము హృదయము నుండి ఆవిర్భవించేవి. ప్రతి ఒక్కటి హృదయము నుండి వచ్చేవే గాని లోపల ప్రవేశించేవి కావు. ఆధ్యాత్మిక చిత్తమందు అమితమైన ఉద్రేకములు, అమితమైన ఆనందములు ఆవిర్భవిస్తుంటాయి. ఒక్కొక్క తూరి తన్మయత్వము గావిస్తుంది. మత్తును కలిగిస్తుంది కొంతవరకు ఉన్మత్తత కలిగిస్తుంది. అందువలననే నారదుడు చెప్పారు

యద్ జ్ఞాత్వా మత్తో భవతి
స్తబ్ధో భవతి ఆత్మారామో భవతి.

అన్నింటికి సంకల్పములే మూలకారణము. కనుక మన సుఖదుఃఖములను మరొకరిపై వేయకూడదు. అన్నింటికీ నేనే కారణము, ఎవరు కారకులు కాదు అనే సత్యము గుర్తించినప్పుడు సత్యసంకల్పుడౌతాడు. అట్టి సంకల్ప రూపుడే సాధువు. అట్టి సంకల్పములు ఆవిర్భవించిన తరువాత ఇవన్నీ ఆత్మనుండి వచ్చినవనే స్వభావమును మనం గుర్తించాలి. ఎవరో వచ్చి మన నోటిలో పలకటం లేదు. ఎవరో వచ్చి మన చెవిలో చెప్పటం లేదు. ఇవన్నీ మననుండి

వచ్చినవే. అన్నీ ఆత్మనుండి ఆవిర్భవించినవే. ఈ సత్యము గుర్తించినప్పుడు సర్వసంకల్పరహితుడగును అతడే శాంతి స్వరూపుడు. శాంతి అనగా ఏమిటి? ఎన్ని కష్టములు వచ్చినను, ఎన్ని దుఃఖములు వచ్చినను, ఎన్ని బాధలు కలిగినా సహించి భరించి తప్పుకొని నెట్టుకొని ముందుకు సాగినవాడు శాంతిని అనుభవించినవాడు కాదు. సుఖము, దుఃఖము రెండింటిని మనం చింతించకూడదు. సుఖము ఎంత అశాశ్వతమో దుఃఖము అంత అశాశ్వతమే. రాత్రి ఎంత అశాశ్వతమో పగలు అంత అశాశ్వతమే. ప్రతి ఒకటి కదలి పోయే మేఘములే. ఇవి కూడా సత్యమైనవి కావు. ఈనాడు పౌర్ణమి అని ఆనందిస్తే రేపటి దినము అమావాస్య వస్తుంది. రెండూ అశాశ్వతములే. అందువలనే అనిత్యం అసుఖం లోకం. ఈ జగత్తు అనిత్యము అసుఖమైనదే. ఎవరు నిత్యసుఖము అనుభవిస్తున్నారు? ఎవరు నిత్యానందమును అనుభవిస్తున్నారు ఈ నిముషములో ఆనందమైతే మరునిముషములో దుఃఖము వస్తున్నది. శాంతి మన నుండి ఆవిర్భవించాలిగానీ బయటనుంచి వచ్చేది కాదు.

ప్రతి మానవుడు నాకు శాంతి కావాలి. విదేశీయుని ఏమి కావాలని అడిగితే I want peace అంటాడు. I want peace మూడు పదములు. I- ego. want-desire ఈ రెండింటిని తీసివేయు peace వస్తుంది. peace మన వెంటనే జంటనే ఇంటనే ఉంటున్నది. peace మనలోనే ఉంది. ప్రపంచమంతా pieces.

You are the embodiment of peace
You are the embodiment of Truth
You are the embodiment of Love
You are the embodiment of GOD.

ఈ సత్యము మనం గుర్తించుకున్నప్పుడు అదియే శాంతి.

వేదాంతమందు అధిభౌతికము, అధిదైవికము, అధ్యాత్మికము ఈ మూడింటిని బోధిస్తూ వచ్చారు. అధిభౌతికము దేహము. అధిదైవికము మనస్సు. అధ్యాత్మికము ఆత్మతత్వము. దీనినే The one you think you are the one others think you are, the one you really are. You are not one person but three. నిన్ను నీవు ఎవరుగా భావిస్తున్నావో అది దేహము యొక్క ప్రమాణము. నీవు దేహము కాదు. మనస్సు కాదు. నీవు ఆత్మస్వరూపుడవే. కనుక ఆత్మజ్ఞానము, ఆత్మానందము, ఆత్మత్యాగము అనుభవించే తత్వమే నిజమైన స్వాభావము. అదే పాంచగాయత్రి.

సోహం. ఇదే హంస గాయత్రి. నీవు హంసవే. ఎప్పుడు ఈ తత్వాన్ని నీవు గుర్తిస్తావో అప్పుడు నీవు పరమహంస. అనేకమంది మహాత్ములను సచ్చిదానంద పరమహంస అంటారు. ఆత్మను అనాత్మను వేరుచేసే స్వభావమే పరమహంస లక్షణము. అనాత్మ అయిన దేహ భావము దూరము చేసి ఆత్మ భావమును నిలుపుకుంటుంది. ఇదే హంసయొక్క గుణము. క్షేత్రక్షేత్రజ్ఞ విభాగమే హంసయొక్క గుణము.

ప్రకృతి తత్వము క్రమక్రమేణా కొంతవరకు తగ్గించుకోటానికి ప్రయత్నించాలి. ప్రకృతిని వదలటానికి వీలు కాదు. ప్రకృతి కార్య స్వరూపమైన పరమాత్మ. పరమాత్ముడు కారణ స్వరూపుడు. కారణ స్వరూపమే ఈ జగత్తు. దీని పేరే జగత్తు. జ-గత్. రావటం పోవటం ఇదే జగత్తు అంతా రావటం పోవటం తప్ప శాశ్వతంగా ఉండదు. ఏదీ శాశ్వతంగా పోవటం లేదు. పోయినది తిరిగి వస్తున్నది. వచ్చినది తిరిగి పోతున్నది. ఇది మిథ్య అన్నారు. దీనిని సదసత్ అని చెబుతూ వచ్చారు. దీనినే జగత్తు అన్నారు. అనేక పేరులచేత ఈ జగత్తును మనం అనుభవిస్తున్నాము. జగత్తును వదులుచుకునేటట్లు కాదు జగత్తునందు జగదీశ్వరుని నీవు దర్శించాలి. జగత్తు చైతన్య స్వరూపము. చైతన్యమే దైవ స్వరూపము. అన్న చైతన్యము యొక్క సంబంధమే. దీనిలో విసర్జించవలసినవి కొన్ని, తీసుకోవలసినవి కొన్ని ఉంటున్నాయి. ఒక మార్కెట్టుకు వెళ్ళావు. కమలా పండును ఒక్కటి కొన్నావు. పై తోలును తీసి గింజలను తీసి జ్యూసును త్రాగాలి. నేను కొన్నానని తోలు కూడా తింటావా? నేను డబ్బు ఇచ్చానని గింజలు కూడా తింటున్నావా? డబ్బిచ్చి కొన్నదే కాని కొన్ని విసర్జించాలి కొన్ని స్వీకరించాలి. దేహమే పండు. దేహము ఫలమే. ఇందులో నీవు అనుభవించవలసినవి కొన్ని విసర్జించవలసినవి కొన్ని. దుర్భావములు, దుర్గుణములు, దురాలోచనలు ఇవన్నీ విసర్జించాలి. ఇవి విత్తనముల వంటివి. విత్తనములు దగ్గర పెట్టుకుంటే మొక్కలవుతాయి. అనుభవించవలసినది ఏమిటి? మధురమైనది. వచనం మధురం. దృష్టి మధురం. శ్రవణం మధురం. అంతా మధురమే స్వీకరించాలి. పండు నేను కొన్నాను కదా అని ఈ విత్తనములు నములుతే నోరు రుచి పాడైపోతుంది. మనకు మనం పాడు చేసుకోటానికి కారణం ఏమిటి? దురాలోచనలే. ఎప్పుడు దురాలోచనలు ప్రారంభమైనా ఛీ ఇది మానవుడను రావలసినది కాదు I am not animal. అని తరిమి కొట్టటానికి ప్రయత్నించాలి. రాగద్వేషములు అసూయ డంబములు ఇవన్నీ పశు గుణములు. సత్యము, ధర్మము, అహింస నా గుణములు. అని భావించాలి.

సహనము, దయ నా స్వాభావ్యం అనుకోవాలి. ఈ కరుణా రసం చేతనే మానవుడు దైవం చూడగ ప్రయత్నించాలి. అదియే శ్రీరాముని ప్రథమ గుణము. అదియే రామచరిత్రను పవిత్రంగా

06079607

విస్తు వచ్చింది. ప్రతి మానవునిలో ఈ కరుణా రసము ఆవిర్భవించాలి. మానవుని యందు ఏనాడు శోకము రాకూడదు. శోకం ఎప్పుడు వస్తుంది? దుర్గుణములను పెంచుకున్నప్పుడే శోకరసం మనలో వస్తుంది. అందుకే హృదయాన్ని ప్రేమతో నింపుకో. నీ హృదయమనే tankను నీవు ప్రేమతో నింపుకుంటే mouth అనే tap నుండి మంచి మాటలే వస్తాయి. కన్నులనుండి మంచి దృష్టి వస్తుంది. tank వాటరు ఎట్టిదో tap బయటపెట్టింది. కనుకనే Start the day with Love.

Spend the day with Love

Fill the day with Love

This is the way to GOD.

ఈ ప్రేమ తత్త్వము మన హృదయంలో నింపుకోవాలి. ప్రేమలేని హృదయము కేవలము బ్రతికిన శవము ప్రేమ స్వరూపులుగా మనం తయారు కావాలి.

కనుక ప్రేమనే మనం పెంచుకోవాలి. మిగిలినవన్నీ మనం పెంచకపోయినా ప్రేమయే అన్నింటిని పెంచుతుంటుంది. ఒక విత్తనము భూమిలో నాటితే దాని నుండి వృక్షము యొక్క కొమ్మలు రెమ్మలు ఆకులు అన్నీ అదే పెంచుతుంది. ఒక seed మాత్రమే నాటావు. కొమ్మలు ఎక్కడనుంచి వచ్చాయి? రెమ్మలు ఎక్కడనుంచి వచ్చాయి? ఆకులు ఎక్కడనుంచి వచ్చాయి? అన్నీ ఆ seed నుంచి వచ్చాయి. fruits, flowers కూడా ఆ seed నుండే వచ్చింది. ప్రేమ అనే బీజములు నుంచే సంకల్పములు ఆ ప్రేమనుండే వస్తాయి. ఈ వృక్షమంతా ప్రేమ వృక్షమే. దీనిపైన అప్పుడప్పుడు కొన్ని పక్షులు వచ్చి వాలుతాయి. త్యాగరాజు చెప్పాడు.

చుట్టి చుట్టి పక్షి పిల్ల చెట్టు వెదకు రీతి
భువిని పుట్టగానె నీ పదములు పట్టుకొన్న
నన్ను బ్రోవరా రామా నన్ను బ్రోవరా..

ఎగిరి ఎగిరి పక్షులన్నీ ఒక చెట్టు మీద వాలుతుంటాయి అలసిపోయి. కాబట్టి ప్రపంచములో అలాంటి అలసిన పక్షులు ఈ ప్రేమ అనే వృక్షముపై వచ్చి వాలుతుంటాయి. అలా వచ్చిన పక్షులు ఊరకే ఉండవు. శబ్దం చేస్తుంటాయి. ఇంతేకాదు. ఆ చెట్టు క్రింద సేద తీర్చుకోవాలని ఎవరైనా వస్తే అక్కడంతా మాలిన్య పరుస్తాయి. అందువలననే శంకరులవారు

06019608

జన్మ దుఃఖం జరా దుఃఖం జాయా దుఃఖం పునః పునః

అంత్యకాలే మహా దుఃఖం తస్మాత్ జాగ్రత జాగ్రత జాగ్రత.

అని చెప్పారు. మనం ఈ వృక్షము క్రింద ఉన్నాము. ఈ ప్రేమ వృక్షముపై దుర్గుణములనే పక్షులు వాలాయి పక్షులను తోలాలంటే ఆ చెట్టు క్రిందకు పోయి ఇష్ ఇష్ ఇష్ అన్నప్పుడు ఆ పక్షులు ఎగిరిపోతాయి. అదే విధముగా ప్రేమ వృక్షముపై వాలిన పక్షులు పోవాలంటే రామా! కృష్ణా! గోవిందా! అని భజన చేస్తే ఆ పక్షులన్నీ లేచిపోతాయి.